Eenadu 06/12/17



# వ్యూహం, ఎత్తుగడే కాదు ఓపిక ఉండాలి

- మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి
- అఖిల భారత సివిల్ సర్వెంట్స్ శిక్షణార్థులకు పాఠాలు



మాట్లాడుతున్న ఎన్వీఎస్‌రెడ్డి

ఈనాడు, హైదరాబాద్: భారీ ప్రాజెక్ట్‌లను చేపట్టినప్పుడు సవాళ్లను అధిగమించాలంటే వ్యూహం, ఎత్తుగడలతోపాటు ఓపిక ఉండాలని మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి అన్నారు. అఖిల భారత సివిల్ సర్వీస్ శిక్షణార్థులకు మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ఆయన మంగళవారం పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మెట్రోప్రాజెక్ట్‌లో ఎదుర్కొన్న సవాళ్లు, అధిగమించిన తీరును వివరించారు. 'సమస్యలు ఎదురైనప్పుడు డీలా పడకుండా స్ఫూర్తి, దార్శనికత ఉండాలన్నారు. హైదరాబాద్ మెట్రోని కేవలం ప్రజారవాణా ప్రాజెక్ట్‌గా కాకుండా పట్టణ పునఃనిర్మాణంగా తీసుకున్నామని మెట్రో ప్రారంభమైన మియాపూర్-అమీర్‌పేట-నాగోల్ 30 కి.మీ. మార్గంలో చేపట్టిన సుందరీకరణ పనులను వివరించారు. ఎన్వీఎస్‌రెడ్డిని ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి.పి.ఆచార్య సత్కరించారు. కోర్సు సమన్వయకర్త అనిత బాలకృష్ణన్, అదనపు డీజీ బి.వెంకటేశ్వర్‌రావు, న్యాయ విద్య సహాయ ఆచార్యులు డాక్టర్ ఆర్.మాదవి పాల్గొన్నారు.